మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## తప్పులు లేకుండా ఓటర్ జాబితాను నమోదు చేయాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:**ఎన్నికల ఓటరు జాబితా తప్పులు లేకుండా శుద్ధమైనదిగా తయారు చేసుకోవడంలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల శిక్షకులతో సమీక్ష నిర్వహించి వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి శుద్ధమైన ఓటర్ జాబితా రూపొందించుకోవడం చాలా అవసరమన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసుకునేందుకు బూత్ స్థాయిలో బీఎల్ఓలది కీలక పాత్ర ఉంటుందన్నారు. ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు సేకరించాల్సిన బాధ్యత బీఎల్ఓఎల్‌పై ఉంటుందన్నారు. అందువల్ల ప్రభుత్వం స్పెషల్ సమ్మరి రివిజన్-2 ప్రకారం నూతనంగా వచ్చిన నిబంధనలు, మార్పులు, సడలింపులపై బీఎల్ఓలకు మంచి శిక్షణ ఇచ్చి వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫారం 6,7,8పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు మాస్టర్ ట్రైనర్లు నియోజకవర్గ ట్రైనర్లకు శిక్షణ ఇస్తారని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, మాస్టర్ ట్రైనర్లు, నియోజకవర్గ ట్రైనర్లు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## పని చేసేవారికి జీతాలు పెంచరా..?

**సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి**

**భూత్పూర్,జూలై 18 ప్రభాతవార్త :** ఎండనకా... వాననకా కష్టపడి పని చేసే మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తమకు జీతాలు పెంచాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ నిరసనలు, ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వానికి,పాలకులకు చీమకుట్టినట్టు కూడా లేకుండా నిమ్మకు నీరెత్తిన చందంలా మారారని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లికురుమూర్తి అన్నారు. తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగ్రామం అన్నసాగర్‌లో ఇంటిముందు కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న కురుమూర్తి కార్మికులనుద్దేశించి మాట్లాడారు. లక్షలకు లక్షలు పెంచుకునే ఎమ్మెల్యేలు,మంత్రులు చమటోడ్చి కష్టించిపనిచేసే పారిశుద్ధ్యకార్మికులకు జీతాలు పెంచడంలో ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇకనైనా మేల్కొని సమంజసమైన పారిశుద్ధ్యకార్మికుల కనీసడిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లాకార్యదర్శి సాంబశివుడు,సిఐటియు జిల్లానాయకులు కురుమన్న,వెంకటేష్‌తో పాటు పలువురు కార్మిక నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సోదరుడు, బిఆర్ఎస్ నేత ఆల శశివర్ధన్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కార్మిక నేతలు

## ఎన్నికలపై అధికారులకు అవగాహన:కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జూలై 18 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్‌లకు మంగళవారం రెండవ దశ సమ్మరి రివిజన్ 2023 ఓటరు జాబితా సవరణ, నమోదు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ తరగతులు డిస్ట్రిక్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. ఈ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటి)లు బూత్ లెవల్ ఆఫీసర్స్, బూత్ లెవల్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ సమ్మరి రివిజన్ 2023 ఓటరు జాబితా తయారు చేయాలని,సవరణలు ఏమైనా ఉంటే సరిచూడాలని ఖచ్చితమైన ఆధారాలు సమాచారం ప్రకారం సవరణ చేయాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాలు మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్‌లో వివరాలు నమోదు ప్రక్రియ సరిచూసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలవద్ద మౌలికవసతులు సౌకర్యాలు తనిఖీ చేయాలన్నారు. రివిజన్ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు ముఖ్యపాత్ర వహించాలని ఓటరు జాబితాను నవనీకరించడం శుద్ధిచేయడం కోసం వారికి కేటాయించిన ప్రాంతానికి సంబంధించిన వాస్తవ విషయాల ద్వారా క్షేత్రస్థాయి సమాచారం సేకరించి పొందుపరచడంలో కీలక పాత్ర వహించాలని అన్నారు. తద్వారా స్పష్టమైన ఓటరు జాబితా సిద్ధం చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రాంచందర్, ఎన్ఎల్ఎంపి, టిఎల్ఎంపి ఏసి ఎల్ఎంటిఎస్, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

## తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** స్వచ్ఛమైన తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడంలో బీఎల్‌వోలు కీలక పాత్ర వహించాలని కలెక్టర్ జి రవినాయక్ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు,ఓటరుజాబితా,ఎన్నికలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరు జాబితా తయారీలో ఆయా స్థాయిల్లో నిర్వహించాల్సిన విధులపై తగు సూచనలు చేశారు.18ఏండ్లు దాటి కొత్తగా ఓటరుగా నమోదుచేసుకున్నవారితో ఫా రం-6 తోపాటు వారు గతంలో ఉన్న ప్రాంతం నుంచి బీఎల్‌వోలతో వివరాలు తెప్పిం చుకుని నమోదుచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీపై బీఎల్‌వోలకు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనెర్లకు ఈనెల19న శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదే శించారు. ముఖ్యంగా ఇంటింటి సర్వే ఓటరు జాబితా యాప్ మెకానిజం అన్ని తెలుసుకో వాలని, అంతిమంగా ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా ఎలా తయారు చేయాలో మాస్టర్ ట్రైనర్లకు వివరంగా తెలియజేయాలన్నారు. స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీవో అనిల్ కుమార్, జెడ్పీ సీఈవో జ్యోతి, డీఆర్‌డీవో యాదయ్య, తాసిల్దార్లు హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

## రైతు బాగుకోసం పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం..

**నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి**

**కోయిల్‌కొండ,జులై 18 ప్రభాతవార్త :** రైతుబాగు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని రైతు వేదిక దగ్గర ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత మాటలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి విద్యుత్ అందక, ఓ పక్క మోటార్లు కాలిపోయి రైతులు తీవ్ర అవస్థలు పడేవారన్నారు. రైతుల గురించి చర్చించే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పేట నియోజకవర్గంలో సబ్ స్టేషన్‌లో సంఖ్యను పెంచి వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఎరువులు దొరకక వ్యవసాయం చేసే పరిస్థితి లేకుండా పోయేది అన్నారు. నేడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం ఓ పండగలా కొనసాగుతుందన్నారు. కోయిల్‌కొండ మండలానికి నూతనంగా 9 చెక్ డ్యాములను తేవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బిక్షమెత్తుకోవాల్సిన పరిస్థితి రైతులకు దాపురిస్తుందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా మండలానికి త్వరలోనే సాగునీరు తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ఎస్. రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ సర్పంచ్ రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా మండల సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ ఆంజనేయులు, మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# 50 ఏళ్ల గిరిజన సమస్యకు పరిష్కారం..!

**ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు**
**26 మంది గిరిజనులకు 13.20 ఎకరాల పోడుభూముల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి డి.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గిరిజనుల పోడు భూముల సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపించిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం దాచక్‌పల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 26 మంది గిరిజనులకు 13 ఎకరాల 20 గుంటల పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు భూముల సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగిందని, అలాంటిది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు భూములకు పట్టాలు ఇచ్చామని అన్నారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, తాము అహర్నిశలు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి దాచక్‌పల్లి గ్రామంలో టంకర నుండి దాచక్‌పల్లి గ్రామంలో టంకర నుండి దాచక్‌పల్లి వరకు 52 లక్షల 50 వేల రూపాయలతో ఆధునీకరించిన బిటి రోడ్డును ప్రారంభించారు. 19 లక్షల 24 వేల రూపాయల వ్యయంతో మన ఊరు మనబడి కింద నిర్మించిన పాఠశాలను ప్రారంభించారు. 18 లక్షల వ్యయంతో దేవాలయం ప్రహరీని పారాపీట్ వాల్ నిర్మించగా దానిని ప్రారంభించారు. దీంతోపాటు గ్రామంలో ఒక్కొక్కటి 5 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన 2 సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో దేవాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల ప్రొసీడింగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తాము గిరిజనుల పోడు భూముల సమస్యను తీర్చడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, తాగునీరు మురికి కాలువల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. తెలంగాణ రాకముందు కేవలం 200 రూపాయల పెన్షన్, 3 గంటలు మాత్రమే విద్యుత్ వచ్చేదని, సరైన పంటలు పండక, ఎన్నో కష్టాలు రైతులు ఎదుర్కొన్నారని అలాంటిది ఈరోజు 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు 2 వేల పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుభీమా, రైతుబంధు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని, ఇలాంటి పథకాలు పక్కన ఉన్న కర్ణాటక, ఇతర రాష్ట్రాలలో సైతం లేవని దీనిని ప్రజలు గుర్తించాలని అన్నారు. మన ఊరు మన బడి కింద పాఠశాల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందని, భవిష్యత్తులో గ్రామానికి సంబంధించి ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తామని మంత్రి వెల్లడించారు. దాచక్‌పల్లి గ్రామం నుండి 6 మంది విద్యార్థులు కెజిబివికి ఎంపికయ్యారని,హన్వాడ మండల కేంద్రంలో 2 బిసి మహిళ గురుకులాలను ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై లక్ష25 వేల రూపాయల ఖర్చుతో చదివించడం జరుగుతుందని తెలిపారు. చెంచు కాలానికి కోటి 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బిటి రోడ్డుకు త్వరలోనే టెండర్లను రికాల్ చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు మంత్రి గ్రామంలో తిరిగి గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హన్వాడ ఎంపిపి బాలరాజు, దాచక్‌పల్లి సర్పంచ్ బాలకిష్టారెడ్డి, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపిడిఓ ధనుంజయ్‌గౌడ్, మాజీ జడ్పీటిసి కరుణాకర్‌గౌడ్, రమణారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు మంత్రి వెంట ఉన్నారు.


పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సిసి బిటి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


దాచేపల్లిలో మన ఊరు మనబడి పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి

## దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో

# 24 గంటల ఉచిత విద్యుత్..!

**కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో.. కరెంటు వెలుగుల బిఆర్ఎస్ కావాలో తేల్చుకోవాలి**

**ధరూర్,జులై 18 ప్రభాతవార్త :** ధరూర్ పరిధిలోని చింతరేవుల రైతువేదికలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ విధానాల వల్లనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ ప్రాంతం సర్వ నాశనమైంది. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో రైతు బాంధవుడు కెసిఆర్ రైతుల కోసం రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టి రెండు పంటకు పదివేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు పుష్కలమైన సాగనీరును అందించడం జరుతుందన్నారు. చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుంది. దీనితోపాటు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందించడం జరుగుతుంది. సబ్సిడికి ఫర్టిలైజర్‌లను కూడా ప్రభుత్వం తరపున అందించడం జరుగుతందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యాం ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మిగులు విద్యుత్ ఉన్నాకూడా అక్కడి రైతులకు ఇస్తున్నది 8 గంటలే. మిగులు విద్యుత్ అమ్ముకుంటారు తప్ప రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలనేది కాంగ్రెస్ విధానం కానేకాదు. బిజెపి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే కాంగ్రెస్ ఉచిత కరెటు వద్దంటుందని ప్రజలు, రైతులు అర్థం చేసుకోవాలని కోరుతున్నానన్నారు. రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులు కూడా ఆత్మ గౌరవంగా బతకాలని ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతుల సమస్యలు, సాదకబాదకాలను తెలుసుకోవడానికి ఒక వేదిక ఉండాలని రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నేడు రైతులు పంటలు పండించుకోవడం జరుగుతుంది. పొలాల దగ్గర ఏ సమయంలో అయినా వెళ్లి రైతులు పొలాలకు నీళ్లు పెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంటే ఆర్థికంగా ఎదుర్కొంటే చూసి ఓర్వలేక రైతులకు మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. రైతులంతా అప్రమత్తంగా మూడుగంటల కరెంటు మాకు వద్ద కెసిఆర్ నాయకత్వంలో 24 గంటల ఉచిత కరెంటు మాకు కావాలని కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ నరహరిగౌడ్, సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, కో ఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌గౌడ్, ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి


హాజరైన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

## బీఆర్ఎస్‌లో నాణ్యమైన ఉచిత విద్యుత్..

**-ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, జూలై 18 ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందు తుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పులిజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉచిత విద్యుత్‌లో తెలంగాణ రాష్ట్రం వెలుగులు జిమ్ముతుంటే పరాయి పాలకులు కిరాయి నేతల కాంగ్రెస్ పార్టీకి కండ్లు మండుతున్నాయని విమర్శించారు. వ్యవసాయం దండుగ అన్న చంద్రబాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి చంద్రభూతం లాగా తెలంగాణను పట్టుకొని పీడిస్తున్న పెనుభూతంగా మారారని రాష్ట్ర ప్రజలు మండిపడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఉచితంగా విద్యుత్‌ను అందించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి, రైతుబంధుతో పెట్టుబడి సహాయం అందించి, రైతులకు రైతు భీమాతో భరోసా, రైతు కల్లాలను ఏర్పాటు చేసి, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు 3 పంటలతో కళకళలాడే విధంగా చేస్తున్నారన్నారు. అమెరికాలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక కుట్రలు రేవంత్‌రెడ్డి రూపంలో బయటపడటంతో రైతులు భగ్గుమంటున్నారని, కరెంట్ వ్యతిరేక కాంగ్రెస్ తీరుపై రైతన్నలు కదం తొక్కుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలోని చెన్నకేశవస్వామి, ఎల్లమ్మ దేవాలయాల నిర్మాణాలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ అరుణ, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, నాయకులు రామాచారి, రవీందర్‌రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.


నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## రాహుల్‌గాంధిపై కెటిఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించం..

**జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం: టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు జగిత్యాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధికి క్లబ్‌లు పబ్‌లు తిరుగుతారని ఆయనకు వడ్లు, ఎడ్ల తెలియని అంటూ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర పిలుపు మేరకు, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిగ్నల్‌గడ్డ అంబేద్కర్ చౌరస్తా వద్ద కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన టిపిసిసి రాష్ట్ర ఉ పాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంలో మీ నాయన కెసిఆర్ సోనియాగాంధికి తెలంగాణ రాష్ట్రం ఇస్తే పార్టీని విలీనం చేస్తానని మోసం చేసిన వ్యక్తి కెసిఆర్ అని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. కెటిఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఉచిత విద్యుత్ సరఫరా 24 గంటలు ఈనాడు ఎక్కడ సరఫరా చేయడం లేదని దానిపై స్పష్టత ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని ఆయన పేర్కొన్నారు. చిల్లరగా మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటారని ఆయన పేర్కొన్నారు. దేశంకోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన కుటుంబం రాహుల్‌గాంధిది అని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృషివల్లనే రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు అయిందని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.


మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కార్మికులకు పట్టించుకోని సర్కార్..

**- రెగ్యులరైజ్ చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి**


క్యాంప్ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న కార్మికులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. మంగళవారం బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్, మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున జడ్చర్లకు చేరుకొని క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్, బాగి కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 9ఏండ్లు దాటినా గ్రామ పంచాయతీ కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మికులకు ఇస్తున్న జీతం కేవలం 8500 అని అది కూడా ఇద్దరు ముగ్గురు పంచుకుంటున్నారని, మల్టీపర్పస్ విధానంతో ప్రభుత్వం కార్మికుల శ్రమదోపిడీ చేస్తుందన్నారు. కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, ఏడాదికి రెండు జతల డ్రెస్సులు ఇవ్వాలని, సబ్బులు, నూనెలు ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని, ఆరోగ్య బీమా రూ.10లక్షలు, కార్మికులు చనిపోతే దహనసంస్కరణలకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐటీఐ చేసిన వారిని స్కిల్డ్ కార్మికులుగా గుర్తించి జీవో నెంబర్60 ప్రకారం రూ.19500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు లక్ష్మయ్య, నర్సింహులు, బాలస్వామి, వెంకటయ్య, శ్రీనివాస్, జంగయ్య, పెంటయ్య, రాములమ్మ, నిర్మలమ్మ, ఎల్లమ్మ, శ్యామలమ్మ, భాగ్యమ్మ, మీనాక్షి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మహిళా ఆత్మహత్యాయత్నం..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 (ప్రభాతవార్త):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని సలకలపేట గ్రామానికి చెందిన జ్యోతి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం ఉదయం 11 గంటలకు చోటు చేసుకుంది. సలకలపేట గ్రామానికి చెందిన చంద్రారెడ్డి భార్య జ్యోతి. తనకు సంబంధించిన వ్యవసాయ భూమిని తన భర్త చంద్రారెడ్డి సోదరుడు వెంకట్‌రెడ్డి తన పేరిట చేసుకున్నాడని, భూ వివాదంలో గతంలో సదరు మహిళా పెట్రోల్ పోసుకొని కలెక్టర్ కార్యాలయంలో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడంతో సదరు అధికారులు సర్దిచెప్పి పంపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు భూ వివాదం పరిష్కారం కాకపోవడంతో మహిళా తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తనపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. స్పందించిన పోలీస్ సిబ్బంది ఆమె నుంచి పెట్రోల్ డబ్బాను తొలగించి మహిళా ప్రాణాలను కాపాడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



## బావిలో కుళ్లిన శవం..

**- విచారణ చేపడుతున్న పోలీసులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** బావిలో కుళ్లిపోయిన శవం లభ్యమైంది. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్ల మండల పరిధిలోని కోడ్గల్ , కుర్వపల్లి శివారులోని కోల్ బావిలోనుంచి దుర్వాసన వస్తుండడంతో గమనించిన నవీనరెడ్డి బావిలోకి చూడగా కుళ్లిన శవం కనిపించడంతో గ్రామస్తులకు, పోలీసులకు తెలిపాడు. సమాచారం తెలుసుకున్న సీఐ రమేశ్‌బాబు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని బావిలో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. శవం గుర్తుపట్టలేని స్థితిలో ఉందని, సుమారు ఐదు రోజులు కిందట మృతిచెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతిచెందిన వ్యక్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు మృతదేహంపై ఉన్న ఆనవాళ్లతో ఇటీవల మిస్సింగ్ కేసుల నమోదైన వాటితోపోల్చి గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేశ్‌బాబు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు గుంపులుగా బావిదగ్గరకు చేరుకున్నారు.

## లక్ష ఇరవై ఐదు వేల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

**- సీఎం రిలీఫ్ చెక్కు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు**

**వీపనగండ్ల, జూలై18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని వల్లభాపురం తాండకు చెందిన భాష నాయక్ కూతురు బేబీ వాసంతి అనారోగ్యం పాలయింది. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లక్ష 25వేల రూపాయలు మంజూరు చేశారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గ్రామ సర్పంచ్ అంజయ్య నాయక్ అందజేశారు. బేబీ వాసంతి తండ్రి భాష నాయక్ మాట్లాడుతూ... మా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఇచ్చినందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉపాధ్యాయ విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి..

**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుల డిమాండ్**

**వీపనగండ్ల, జూలై18, ప్రభాతవార్త:** యుఎస్‌పీసీ మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో వివిధ పాఠశాలలో పర్యటించి తక్షణమే రెండవ పీఆర్‌సీ ని నియమించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానంను సవరించాలని, బదిలీలు, పదోన్నతుల కోడ్ రూపొందించాలని డిమాండ్ చేశారు. పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిమాండ్స్‌తో కూడిన కరపత్రం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు బీసన్న, వినోదకుమార్ తదితరులు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని, ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, పండిట్, పీఈటీలకు పదోన్నతుల్లో సీనియారిటీ కల్పించాలని డిమాండ్ చేశారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకి పంపించాలని మోడల్ స్కూల్, గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలల్లో పారిశుధ్యకార్మికులను నియమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యల కోసం వచ్చే నెల 12న జిల్లా కేంద్రాల్లోను , సెప్టెంబర్ 1వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, జ్ఞానలక్ష్మి, వినోద్, శ్రీలత, కవిత, శ్రీధర్, సుచరిత, రజిని, పావని, తిరుపాజి, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



### వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలను

## సందర్శించిన ఎస్‌ఎఫ్ఐ బృందం..

- విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలయినా అందని పాఠ్య పుస్తకాలు
- మరి చదువులెట్ల సాగేది
- పాము కాటుకు గురైన విద్యార్థి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ , సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలి
- ఎస్‌ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి , జిల్లా కార్యదర్శి ఆది

**వీపనగండ్ల, జూలై18, ప్రభాతవార్త:** వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మహేందర్ అనే విద్యార్థి శనివారం రాత్రి పాము కాటుకు గురికావడంతో ఆ మరుసటి రోజు ఉదయం పరిస్థితి విషమించడంతో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. దీంతో గురుకుల పాఠశాలను ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, ఎస్‌ఎఫ్ఐ బృందం ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ... పాము కాటుకు గురైన విద్యార్థి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా లేదు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో నేటికీ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోతే వారి చదువులు సాగేది ఎలా అని మండిపడ్డారు. గురుకుల పాఠశాల క్రీడా స్థలంలో సరైన విద్యుత్ సౌకర్యం లేదని విద్యార్థుల స్నానపు గదులలో కనీసం టాయిలెట్స్ కూడా లేవు అని, స్నానం గదులలో మొత్తం వాటర్ లీక్ అవడం వలన స్నానాలు బయటే చేయాల్సిన దుస్థితి. మినరల్ వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని, మినరల్ వాటర్ ప్లాంట్ బాగు చేయడానికి నిధులు లేవా వారు ప్రశ్నించారు. కనీస సమస్యలు కళ్ల ముందు కనిపిస్తున్న ఏం పట్టనట్లు బాధ్యత రహితంగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారు. 550 మందికి పైగా చదువుతున్న విద్యార్థులకు సరైన తరగతి గదులు లేక వరండాలోనే కూర్చోబెట్టి బోధన చేస్తున్నారని అలా కాకుండా, తరగతి గదిలోనే బోధించాలని వారు ప్రిన్సిపాల్‌కి సలహా ఇచ్చారు. బోధన తరగతి గదులలో , వరండాలో విద్యార్థులు నిద్రపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు గుర్తు చేశారు. వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాల సమస్యలతో స్వాగతం పలుకుతుందని, గతంలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. వీటిపై ఇప్పటికైనా అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలు పరిష్కరించాలన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్, కొల్లాపూర్ ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థి పాము కాటు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో గురుకుల పాఠశాల కోసం స్థలం సేకరణ చేసినప్పటికీ, బడ్జెట్ కేటాయించినప్పటికీ సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం చాలా దురదృష్టం అన్నారు. తక్షణమే సొంత భవనం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించిన వారిలో ఎస్‌ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి ఉన్నారు



పాఠశాలలో వంటశాలను పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

# మణిపూర్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

**- చర్చిలు, క్రిస్టియన్లపై దాడులు అరికట్టాలి**

**- జడ్చర్లలో శాంతి ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** మణిపూర్‌లో రాష్ట్రంలో గత 70 రోజులుగా క్రైస్తవులకు. చర్చిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా జడ్చర్ల పట్టణంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. జడ్చర్ల బేతని ఎంబీ చర్చి, నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిగుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్చర్ల డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడాలని, అక్కడ జరుగుతున్న హింసలను ఆపాలని, శాంతియుత వాతావరణం నెలకొల్పి నిస్సహాయులకు అండగా నిలవాలని కోరారు. కూల్చివేసిన చర్చిలను పునర్నించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ కల్వరి ఎంబీ చర్చి కమిటీ సభ్యులు పాస్టర్లు, నియోజకవర్గంలోని పాస్టర్లు మద్దతు తెలిపారు. సేవ్ మణిపూర్, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మణిపూర్‌లో హిసంను ఆపాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో బేతని ఎంబీ చర్చి అధ్యక్షుడు జేడీ బెంజిమన్, కార్యదర్శి దేవదానం, జడ్చర్ల నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ కే విలియంబూత్, కమిటీ సభ్యులు డేనియేల్,జోసెఫ్, లారస్, నిత్యానందం, ఎబినేజర్, దేవాదాసు నాయుడు, శ్యామ్యూల్, ముడా డైరెక్టర్ ప్రీతం, నతానియేల్, ఏలియా, సుదర్శన్, యూత్ అధ్యక్షుడు గద్దం సందీప్, ప్రవీణ్, మహేందర్,మహేశ్, బన్ని, ప్రసాద్, అరుణ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న క్రైస్తవులు

## వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పంచాయతీ కార్మికుల సమ్మె...

**- ఎమ్మెల్యే కార్యాలయం ముందు పంచాయతీ కార్మికుల ధర్నా**

**కల్వకుర్తి, జూలై18 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె మంగళవారానికి 13వ రోజుకు చేరుకుంది. కల్వకుర్తి నియోజకవర్గంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకొని ఎంపీడీఓ కార్యాలయం నుంచి పాలమూరు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు భైఠాయించి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వాని చలనం లేదన్నారు. సమ్మెకు నెల రోజుల నుంచి కలెక్టర్, డీపీఓ, కమిషనర్లకు వినతులు అందించిన ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు పంచాయతీ కార్మికులు పూనుకున్నారన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంట నే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, పంచాయతీ కార్మికులు మహేష్, శంకర్, మురళీ, యాదయ్య, విమల్‌నాయక్, ఆంజనేయులు, పరుశరాములు, సాయమ్మ, లక్ష్మమ్మ, మంజుల, రావలీల, జంగయ్య, నరేష్, ఆశీర్వదం తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## కెటిఆర్ డౌన్ డౌన్, నియంత పాలన అంతం కావాలి..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాటికి శ్రీహరి**

**మక్తల్, జూలై 18 ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షుడు వాటికి శ్రీహరి ఆధ్వర్యంలో రాహుల్ గాంధిపై కెటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ చౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. జగిత్యాలలో మంత్రి కెటిఆర్ విలేఖరుల సమావేశంలో రాహుల్‌గాంధిని అనుచితంగా మాట్లాడడమే కాకుండా వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని మాట్లాడారు. రాహుల్‌గాంధి క్లబ్‌లు, పబ్‌లు తిరుగుతారని ఆయనకు వడ్లు తెలియవు, ఎడ్లు తెలియవు అని హేళన చేసే విధంగా మాట్లాడారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. దేశంలో హరిత విప్లవం, క్షీర విప్లవం తెచ్చి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో 30 కోట్ల మందికి కూడా కనీసం తినడానికి కనీసం తినడానికి తిండిలేని పరిస్థితిలో స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని,నేడు దేశం ప్రపంచంలోనే 250దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిం దన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.నరసింహులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట సురేష్‌కుమార్‌గుప్తా (మాజీ ఉపసర్పంచ్) బి. గణేష్‌కుమార్, మండల అధ్యక్షుడు గొల్లపల్లి నారాయణ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ నూరుద్దిన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి మల్లేష్, ఎస్సీసెల్ నియోజకవర్గం నాయకులు ఎ. రవికుమార్, పట్టణ అధ్యక్షులు జి. రవికుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కల్లూరి గోవర్దన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్, మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ అన్సా ముద్దిన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఓబులేష్, గుర్లపల్లి సురెందర్‌రెడ్డి, మహ్మద్ అఫ్రోజ్, ఎన్‌ఎస్‌యుఐ యూత్ అధ్యక్షులు బహదూర్, భూత్పూర్ చెన్నయ్యగౌడ్, మహ్మద్ అబ్దుల్ రెహామాన్, వాకిటి శ్యామ్, నరేష్,దీపక్, కిష్టప్ప, నాయకులు పాల్గొన్నారు.



కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## పేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి..

**ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్**

**నారాయణపేట ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త :** పట్టణంలోని గాంధినగర్‌లో పేద ప్రజలందరికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు పాత బస్టాండ్ (మటన్ మార్కెట్ నుండి) ర్యాలీ మెట్రో గార్డెన్‌లో బహిరంగ సభ ఉంటుందని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె. కాశినాథ్ తెలిపారు. స్థానిక భగత్‌సింగ్ భవన్, ప్రజాపంథా పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కాశినాథ్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పేదలందరికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ మాజీ న్యాయమూర్తి తెలంగాణ, నంబికృష్ణ హైకోర్టు న్యాయవాది, ఎం. కృష్ణ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులు, ఎం. హన్మేష్‌చారి, సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులు బి.రాము, సిపిఐఎంఎల్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శితో పాటు పార్టీ జిల్లా ప్రజాసంఘాల నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పట్టణంలోని పేదలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ, మైనార్టీ కాలనీ సాధన సమితి అధ్యక్షులు సాదిక్, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ సాధన సమితి నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్

## నేటి ధర్నాను జయప్రదం చేయండి..

**రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి. నరసింహ**

**ధరూర్, జూలై 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వైఎస్సార్ చౌరస్తాలో జిల్లాలో ఎర్రవైరస్ తెగులు సోకి సుంకు రాకుండా నష్టపోయిన సీడ్ పత్తి రైతులకు నష్ట పరిహారంతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే సీడు రైతుల ధర్నాను ధరూర్ మండలంలోని సీడు రైతులందరూ జయప్రదం చేయాలని రైతులతో మాట్లాడడం జరిగింది. జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు గత 30 సంవత్సరాల నుండి సాగు సీడ్‌పత్తి చేస్తున్నారని ఇప్పటివరకు 2015, 2017, 2018, 2022 సంవత్సరాలలో ఎర్రతెగులు వైరస్‌తో పాటు అతివృష్టి అధిక వర్షపాతంతో పెద్ద మొత్తంలో లక్ష రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోవడం జరిగిందని ఇప్పటివరకు దీనిపై కంపెనీలు గాని ప్రభుత్వం గాని సరైన రీతిలో స్పందించడం లేదని ప్రతి సంవత్సరం నష్టపోవడం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఆనవాయితీగా మారిందని దీనివల్ల రైతాంగం ఆర్థికంగా,సామాజికంగా పెద్దఎత్తున దెబ్బతింటున్నారని దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే ధర్నాను రైతు సోదరులందరు జయప్రదం చేయాలని కార్యక్రమానికి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, ఏఐకెఎస్ జాతీయ నాయకులు సారాంపలి మల్లారెడ్డి వస్తున్నారని తెలిపారు.




మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి. నరసింహ

## ఎమ్మెల్యే ఆల సమక్షంలో చేరికలు..!!

**భూత్పూర్, జూలై 18 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం భూత్పూర్ మండలం వెలికిచర్ల గ్రామానికి చెందిన దాదాపు వందమంది బిజెపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎం కెసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు సీఎం కెసిఆర్ తెలగాణలో అమలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీని బలపరిచి మూడోసారి సీఎంగా కెసిఆర్‌నే గెలిపిస్తారని ఎమ్మెల్యే ఆల ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీలో చేరిన ఇతర పార్టీల వారిని గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆల బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.



వెలికిచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## 14.5 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర, జూలై 18 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి 1 మోటర్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు.దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది.మంగళవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 14.5 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 18 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై18, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారిపై 100పడకల దవాఖాన వద్ద లారీ బోల్తాపడింది. ఐరన్ స్క్రాప్ లోడ్‌తో కూడిన లారీ వర్షానికి అదుపుతప్పి బోల్తా పడింది. అదే సమయంలో రహదారిపై ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలు కావడంతో స్థానిక దవాఖానలో ప్రథమ చికిత్స అందించారు.



## నివాళులర్పించిన ఎమ్మెల్యే..

**ధరూర్, జూలై 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని భీంపురం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గౌని బాలప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి నజీమున్నిసా బేగం, జడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ నరహరిగౌడ్,ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, బిఆర్‌ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా



**మక్తల్, జూలై 18 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సుశాంత్ అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్, సిఐటియు జిల్లా నాయకులు గోవింద్‌రాజ్, ఆంజనేయులు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు భగవంతు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి అజయ్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలలో కూడా రోజువారి వేతనం రూ.620 ఉందని నేడు గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.8500 వేతనం 26 రోజులకు గాని లెక్కేయగా రోజుకు రూ.250 పడుతుందని అన్నారు. తమ సమస్యల పరిష్కారానికి 2023 జులై6నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, అంజి, నరసింహ, డి.వెంకటయ్య,లక్ష్మయ్య,సాయిరెడ్డి,నర్సింహులు,లక్ష్మి, అంజమ్మ, నరేష్, కె. ఆంజనేయులు, బి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపురంలో ఆరోగ్య అవేర్‌నెస్ కార్యక్రమం:డాక్టర్ వంశీకృష్ణ



**వీపనగండ్ల, జూలై18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని వల్లభాపురం గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ అని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వల్లభాపురం గ్రామ ఆరోగ్య శానిటేషన్ , న్యూట్రిషన్ కమ్యూనిటీ కార్యక్రమం గురించి వివరిస్తు వానాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల తీసుకోవాలని జాగ్రత్తలపై, చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్‌తో కూడిన పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో దోమలు లేకుండా జాగ్రత్తలు ఉండాలని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమవర్ధన్, వల్లభాపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి జ్యోతి, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎం, సూపర్‌వైజర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ హోదాకు వన్నె తెచ్చిన మనుచౌదరి

**- నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ - బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ మనుచౌదరికి జిల్లా యంత్రాంగం ఘన సన్మానం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అని కొత్తగా పోస్ట్ ప్రవేశ పెట్టగా ఎలాంటి విధులు ఎలా నిర్వర్తించాలో అందుకు అనుగుణంగా విధులు నిర్వర్తించి వన్నె తెచ్చారని అదనపుకలెక్టర్ మనుచౌదరిని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ప్రశంసించారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌ను మంగళవారం జిల్లా కార్యాలయాలసముదాయం సమావేశ మందిరంలో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులంతా విధుల్లో కష్టపడి పనిచేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని, కానీ విధుల్లో ఉన్న రోజులు కష్టపడేతత్వంతో రాణించేలా ప్రతి అధికారికృషి చేయాలని అకాంక్షించారు. అదనపు కలెక్టర్ మనుచౌదరి జిల్లాకు వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో స్థానిక సంస్థల్లో బాగా కష్టపడి రాణించారని అభినందించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తాను జిల్లాకు వచ్చిన కొత్తలో నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా వెనుకబడి ఉండేదని అయితే రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్ల సాగునీరు వచ్చి ఆర్థికంగా బలోపేతం అయ్యిందన్నారు. జిల్లాకు వైద్య కళాశాల రావడంతో పాటు ఇతర మౌళిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తున్నారని,


అదనపు కలెక్టర్ మనుచౌదరిని సన్మానిస్తున్న దృశ్యం

ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రదర్శించాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్‌నుజిల్లా కలెక్టర్‌తో పాటుజిల్లాఅధికారులు, ఆర్డీఓలు, మండలాధికారులు శాలువాలు, మెమొంటోలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

## ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిమెంట్ విరాళం



**వెల్దండ, జూలై18 ప్రభాతవార్త:** మండలంలోని గానుగట్టు గ్రామ పంచా యతీలో నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ బస్తాలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో కొర్ర హేతిరామస్వామి, ఉప సర్పంచ్ మారుతి రమేష్‌నాయక్, లక్పతీ, ఆంజనేయులు, లోక్యనాయక్, కిషన్, భీముడు, వస్త్రనాయక్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిని అభినందించిన ఎంఈఓ

**వెల్దండ, జూలై 18 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన ప్రణాళికలు, అభ్యాసన దీపికల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 మంది ఉపాధ్యాయులు రూప కల్పనలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌రెడ్డి 1 నుంచి 5వ తరగతిలో విద్యార్థుల కోసం రూపొందించిన గణిత పాఠ్య ప్రణాళికలు, వర్క్ బుక్స్ పుస్తకాల రచనలో పాల్గొన్నారు. రూపకల్పనలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డిని ఎంఈఓ శంకర్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, జైపాల్‌రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## బస్సు సౌకర్యం సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు

**ధరూర్, జూలై 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామానికి చెందిన విద్యార్థులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం లేక రోజు ఆలస్యంగా పాఠశాలలకు వెళ్తున్నారు. ఒకటి రెండు క్లాసులకు హాజరు కాలేక పోతున్నారు. విద్యార్థుల కథనం ప్రకారం రాయచూరు నుండి గద్వాల వెళ్లే ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సులను విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈవిషయాన్ని గతంలో ఆందోళన చేస్తే అదనపు బస్సులు ఏర్పాటు చేశామని హామీ ఇచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు నేటికి స్పందించలేదన్నారు. ఇలా అయితే తాముపాఠశాలకు ఎలా వెళ్లలని ప్రశ్నించారు. వెంటనే పాఠశాల వేళల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## పేదల పెన్నిధి సంస్థ వ్యవస్థాపకులు తలుసాని లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి


వృద్ధులకు చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 18 ప్రభాతవార్త:** పేదల పెన్నిధి సంస్థ నెలకొల్పి గ్రామంలో నిరుపేదలకు అండగా నిలిచి వృద్దులకు తన పెన్షన్ డబ్బులను పంచుతూ తన వంతు సహాయ సహారాలు అందించిన పేదల పెన్నిధి సంస్థ వ్యవస్థాపకులు, రిటైర్డు ఉపాధ్యాయులు తలుసాని లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పాత గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తలుసాని లక్ష్మారెడ్డి సంతాప సభకు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సీపీఎం నాయకులు ఎపీ మల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలుసాని కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని వృద్దులకు దుస్తులను పంపిణీ చేసి అన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ కృష్ణారెడ్డి, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, న్యాయవాది కిశోర్, కుటుంబ సభ్యులు భారతి, సంజీవరెడ్డి, విజయ, దేవేందర్‌రెడ్డి, శారద, శేఖర్‌రెడ్డి, జిల్లావిశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, వార్డు సభ్యులు గౌసుద్దీన్, గ్రామస్తులు యూసుఫ్‌బాబా, ఆవ గణేష్, కరాటే రాజు, స్కైలాబ్, రాంరెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## వర్షం కోసం పూజలు



**ఉండవెల్లి, జూలై 18 ప్రభాతవార్త:** వానలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామస్తులు వినూత్న రీతిలో దేవత విగ్రహాలు, దర్గాలకు ప్రత్యేక పూజలు చేశారు. వానలు కురవని పక్షంలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం గ్రామస్తులు మంగళవారం ఎద్దుల బండ్లు తీసుకుని ఖానాపూర్ ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి కృష్ణానది తుంగభద్ర నది నీటిని తీసుకుని తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఆ నీటితో గ్రామంలో ఉన్న శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేకాలు, పూజలు చేశారు. ఈ దేవాలయాలతో పాటు గోకరయ్య, దస్తగిరయ్య దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వర్షాకాలం ఆరంభమై 46రోజులు దాటుతున్న ఇప్పటివరకు సరైన వర్షాలు కురవలేదని, ఇప్పటికైనా వర్షాలు కురిపించి తమకు పంటలు బాగా పండేలా చూడాలని ప్రజలుఆయా దైవాలకు పూజలు, ప్రార్థనలు చేసిఅన్నదానంచేశారు. మహిళలు తమకు తోచిన పాటలుపాడుతూ, బతుకమ్మలు ఆడుతూ, తిరిగి కాడెద్దులతో ఆంజనేయస్వామిని ఎద్దుల బండిపై కంచుపాడు గ్రామానికి చేరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



**ఉప్పునుంతల, జులై 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాలివాహన నాయకుడు మదనాగుల తిర్పతయ్య మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిరుపతయ్యగౌడ్, మదనాగుల తిర్పతయ్య, మేకల రాంచంద్రయ్య, సీమర్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**- తెలంగాణలో ప్రతి ఒక్కరూ కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుతున్నారు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి**


మాట్లాడుతున్న మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం, జూలై18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బధం సరోజిని దేవి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 8 గంటల నుండి మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామాల వారీగా మంత్రి నిరంజన్‌రెడ్డి వారితో మాట్లాడడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందుతున్నాయా గ్రామ అభివృద్ధి పనులు మంచిగా జరుగుతున్నాయా పలు విషయాలు తెలుసుకోవడం కోసమే ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంరాష్ట్ర ప్రజలు తెలంగాణ ఏర్పడ్డ తరువాత ప్రజలు సంతోషంగా ఉన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో మేలుగా లాభసాటిగా ఉన్నాయి రైతులకు ప్రాధాన్యత ఇచ్చే మొదటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంఅని అన్నారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛ గ్రామాలు చూస్తారు అందరి కలుసుకోవడం సంతోషంగా ఉంది, మిగిలిన గ్రామఅభివృద్ధి పనులను త్వరలోపూర్తి చేస్తాంఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్య నాయక్, బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు వెంకట్రావ్ లక్ష్మారెడ్డి, బాలీశ్వర్‌రెడ్డి, ఘణపురం సర్పంచ్ వెంకటరమణ సాయిలు, పినానాయక్, సత్యం బుచ్చిబాబుగౌడ్, చిన్న ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అకాంక్షలను నేరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**- ఉద్యమకారులకే టికెట్ కేటాయించాలి : జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్**


మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

**వెల్దండ, జూలై18 ప్రభాతవార్త:** కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అకాంక్షలను నేరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం అన్ని విభాగాల్లో దూసుకెళ్లిందని నాగర్‌కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. మండలంలోని అజిలాపూర్ గ్రామంలో జెడ్పీ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం బాలాజీసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామంలో రూ.5లక్షల జెడ్పీ నిధుల ద్వారా నిర్మిస్తున్న అంగనవాడీ ప్రహరిగోడ నిర్మాణం, రూ.16వేలతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోచమ్మ దేవాలయానికి రూ.51వేల విరాళం అందించినట్లుతెలిపారు. సుభిక్షమైన బీఆర్ఎస్ పాలన చూడలేకనే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అన్ని రంగాల్లో వెనుకబాటు తనానికి గురైందని, సీఎం కేసీఆర్ చావు అంచుల వరకు తెలంగాణాను సాధించిన మహాపురుషుడన్నారు. తెలంగాణపై సీఎంకేసీఆర్‌కే కన్న పేగు బంధం ఉంటుందని, ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, సాగునీరు, ఉన్నతమైన విద్య, షాది ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుభీమా, రైతుబంధుతో పాటు ఎన్నో సంక్షేమ ఫలాలు ప్రజలందరికి చేరడంతో విప్లవాత్మక మార్పు వస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి సీఎం కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని, రాష్ట్రంలో అన్ని చోట్ల అడుగుతున్న విధంగానే కల్వకుర్తి నియోజకవర్గంలో కూడా ఉద్యమకారులకే టికెట్ కేటాయించాలని కోరారు. అధిష్టాననిర్ణయమే శిరోధారమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులురమేష్‌గౌడ్, వార్డు సభ్యులు కుమార్, శేఖర్, యాదగిరి, రాములుతో పాటు తదితరులు ఉన్నారు.

# రహదారులు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

**-రహదారుల నిర్మాణం చేపట్టకపోతే ఆర్‌అండ్‌బీ కార్యాలయం ముట్టడిస్తాం : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ**


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ

**అచ్చంపేట, జూలై18 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల్లో రహదారులు లేక ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని బీటీ రోడ్లుగా మార్చి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం బల్మూర్ మండలం బాణాల కొత్త గుడిసెల్లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీతరామపురం వరకు రహదారులను నిర్మించాలని పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పల్లెలకు రహదారులు వేయలేని స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన పేర్కొన్నారు. సీతరామపురం నుంచి బాణాల వరకు బీటీ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి పల్లెలకు రహదారులను ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాన్ని కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పిస్తామన్న మాటలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో బీటీ రోడ్డువేయాలని, లేనిచో ఆర్‌అండ్‌బీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పెంటయ్యయాదవ్, మండికారి బాలాజీ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూలై18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిల్లికండ్ల తాండకు చెందిన రాత్లావత్ గోజి మృతి చెందినది. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టి కాడూరాంనాయక్, పార్టీ ప్రధాన కార్యదర్శి అలీ, మార్కెట్ డైరెక్టర్ రవీందర్‌నాయక్, అరుణ్‌నాయక్, భీంసింగ్, బిచ్య, మణిపాల్ తదితరులు ఉన్నారు.

## పేదలకు ఇండ్ల పట్టాలివ్వాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** పెంట్లవల్లి మండల కేంద్రంలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్రను నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోకో నిర్వహించి డీటీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్గం పర్వతాలు మాట్లాడుతూ పెంట్లవల్లి మండల కేంద్రంలో సర్వే నెం. 22,27లో 14 ఎకరాల భూమిలో 20 రోజుల నుంచి 20 కుటుంబాలు గుడిసెలు వేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారని, రాత్రి పూట విద్యుత్, తాగడానికి నీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వమే స్పందించి విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించి గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నర్సింహ్మా, శ్రీనివాసులు, శివవర్మ, అశోక్, హన్మంతు, శ్రీనివాసులు, రాజేష్, లావణ్య, రమాదేవి, అరుణ, ప్రమీళ, రాజు, రామకృష్ణ, రాము, అబ్దుల్లా, లక్ష్మి, సరోజ, కుర్వమ్మ, రవి, నాగమ్మ, పార్వతి, సాయమ్మ ఉన్నారు.


ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న నాయకులు

## డ్రాప్ అవుట్ లకువరం ఓపెన్ విధానం

**-నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు**


వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** చదువుతోనే గౌరవం, చదువుకుంటే భవిత, బంగారం, చదువును మళ్లీ కొనసాగిద్దామని, సమాజంలో మనం గుర్తింపు పొందుదాం, బంగారు తెలంగాణ సాధిద్దాం, మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ విద్యా విధానం. రాష్ట్రంలోని మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు, మహిళలకు పలు రకాల వృత్తుల్లో వ్యాపార రంగంలో ఉన్న వారికి ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సువర్ణ అవకాశమని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్అన్ని గ్రూపుల్లో విద్యార్థులకు చదువుకునేఅవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని, 14 సంవత్సరాల నిండి చదువు మధ్యలో మానేసిన వారికి, ఎలాంటి చదువు లేని వారికి కూడా ఒక మంచి అవకాశమని, 10వ తరగతి పూర్తి చేసి 15 సంవత్సరాలునిండిన వారికి కళాశాల చదువు మానేసిన వారికి ఇంటర్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే ఒకగొప్ప అవకాశాన్ని ప్రభుత్వంకల్పించిందని డీఈఓ అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ అధ్యయన కేంద్రాల్లో ఆగస్టు 10వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, విద్యాశాఖపరీక్షల విభాగంఅధికారి రాజశేఖర్‌రావు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, జిల్లాలోని వివిధ అధ్యాయన కేంద్రాలు, కోఆర్డినేటర్లు ఉన్నారు.

# కేటీఆర్ మాటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**◆మంత్రి కెటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు**


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**అచ్చంపేట, జూలై18 ప్రభాతవార్త:** జగిత్యాలలో మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీపై అనుచితంగా మాట్లాడటమే కాకుండా వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని మాట్లాడటం సిగ్గుచేటుకరమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మంగళవారం కేటీఆర్ మాటలను నిరసిస్తూ అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాహుల్‌గాంధీకి క్లబ్, ప్లబ్‌లు తెలుసునని, వడ్లు, పత్తి పంటల గురించి తెలియదని హేళన చేసి మాట్లాడటమేమిటని వారు ప్రశ్నించారు. దేశంలో హరిత, క్షీర విప్లవాలు తీసుకొచ్చి అనేక సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో 30 కోట్ల మందికి తినడానికి తిండి లేని దుస్థితిలో జవహర్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ప్రపంచంలోనే 250 దేశాలకు ఆహార ధాన్యాలు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగిందని, జలశయాలు ఆధునిక దేవాలయాలుగా భావించి నాగర్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులను నిర్మించి రైతు సంక్షేమానికి పాటు పడింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులకు రుణవిముక్తులను చేసి మొదటిసారిగాఎపీలో వ్యవసాయానికిఉచితవిద్యుత్, విప్లవత్మాక మార్పులకుశ్రీకారంచుట్టిందన్నారు. కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



**మూసాపేట, జులై 18 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని వేముల స్టేజీ 44వ జాతీయ రహదారిపై మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ మాటాడుతూ రాహుల్‌గాంధిపై మంత్రి కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశామని తెలిపారు. దేశంకోసం ఎన్నో త్యాగాలు చేసిన వంశం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్‌గాందిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్దతి కాదని రాహుల్‌గాంధి కాలి గోటికి కూడా మీరు సరిపోరని కెటిఆర్ఎస్‌ను హెచ్చరిస్తున్నామని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. రాహుల్ గాంధిని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాలాపూర్ ఎంపిటిసి సిజి గోవర్ధన్, కొమిరెడ్డిపల్లి ఎంపిటిసి సంతోషి, నిరంజన్, కావలి నారాయణ, శెట్టి శ్రవణ్, బెల్లంరాజు, బల్లె వంశి పాల్గొన్నారు.


కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అడ్డాకుల, జూలై18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి పిలుపు మేరకు అడ్డాకుల కాంగ్రెస్ మండల నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నాగిరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ అహంకారపూరిత వైఖరిని నిరసిస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం త్యాగాల కుటుంబంలో పుట్టి అతి సామాన్య జీవితం గడుపుతున్న రాహుల్ గాంధీ విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కి లేదని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండుసార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం ఉన్న ప్రధానమంత్రి పదవిని సైతం వదులుకున్న గొప్ప నాయకులు రాహుల్ గాంధీని కొనియాడారు. కనీసం మంత్రి పదవి కూడా తీసుకోకుండా రాహుల్ గాంధీ ప్రజలకు సేవలందించారన్నారు. కానీ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలో ఎందరో సీనియర్ నాయకులు ఉద్యమకారులను పక్కకు తోసి మంత్రి అయినా కేటీఆర్‌కి రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీహరి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కొండ జగదీశ్వర్‌రెడ్డి, మహేవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శకుంతల శేఖర్ రెడ్డి, పరుశురాం, మోహన్, హనుమంత్, బాలయ్య, రాములు, రమేష్, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పునుంతల, జులై 18 ప్రభాతవార్త:** తెలగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుని ఆనందం పొందుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో సీఎం కెసిఆర్, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రతిపక్షాలను అణిచివేత ధోరణి కలిగిన బిఆర్ఎస్ నాయకులు అల్ప సంతోషిలు అన్నారు. టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ విషయంలో మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు విక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వెల్టూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. వ్యవసాయానికి 24 గంటలు ఇస్తున్నామని చెప్పుకునే కెసిఆర్ పెద్ద స్కాం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో జరిగే అవినీతి ఎక్కడ బట్టబయలు అవుతుందోననే ఉద్దేశ్యాలతో కెటిఆర్ ఇతర నాయకులు టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలోమండల పార్టీఅధ్యక్షుడు కట్టఅనంతరెడ్డితో పాటు తిరుపతయ్య గౌడ్, మర్రిపల్లి రాంచంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులను వేచిఉంచరాదు

**- 2టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ**


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త:** ఫిర్యాదుదారులను ఎక్కువ సేపు పోలీస్ స్టేషన్‌లో వేచి ఉంచరాదని ఎస్పీ నరసింహ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం సాయంత్రం ఎస్పీ 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. బాధితులు, ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుదారుల దరఖాస్తులను పరిశీలించి వారికి వెంటనే పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలని ఆదేశించారు. సిబ్బంది తమఆరోగ్యం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహేశ్, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## ఉద్యోగ భద్రత వేతనాలు పెంచాలని నిరసన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రతో పాటు వేతనాలు కల్పించాలని టీఎస్జీవో జిల్లా కోశాధికారి షర్ఫుద్దీన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్వీపర్లు గాంధీ విగ్రహం ముందు మంగళవారం రిలే దీక్షలు చేపట్టారు. స్వీపర్ల దీక్షలకు మద్దతుగా టీఎస్జీవో జిల్లా కోశాధికారి షర్ఫుద్దీన్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో స్వీపర్లు, టీఎస్జీవో సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

**కల్వకుర్తిరూరల్, జూలై 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పేట చెన్నయ్యగౌడ్ (60) కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తాడు. పని నిమిత్తం ఈ నెల 14న కల్వకుర్తి పట్టణానికి వెళ్లి వస్తానని చెప్పి రాకపోవడంతో సమీప బంధువులు, చుట్టు ప్రక్కల ఎంత వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో చెన్నయ్యగౌడ్ కుమారుడు నాగేంద్రగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐతెలిపారు. ఆచూకీ తెలిపిన వారు 9849117105 నెంబరును సంప్రదించాలన్నారు.

## పాత తండా సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**నారాయణపేట ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ధన్వాడ మండలానికి చెందిన మందిపల్లి పాతతండా సర్పంచ్ మాధవి వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి

**ఉప్పునుంతల, జులై 18 ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి ప్రకాష్ (35) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాష్ గత కొన్ని రోజుల నుండి మద్యం సేవిస్తూ ఉండేవాడని రాత్రి పొద్దుపోయిన తర్వాత లక్ష్మాపూర్ శ్రీ వెంకటేశ్వర చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

## అలంపూర్ నూతన సిఐని కలిసిన బీఎస్పీ నాయకులు

**ఇటిక్యాల, జులై 18 ప్రభాతవార్త:** అలంపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాలుగు రోజుల క్రితం రాజు సిఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఇటిక్యాల మండలం కోదండపురం పోలీస్ స్టేషన్ సిఐ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ నాయకులు కేశవరావు, ఎంజి కృష్ణ, తిరుపాల్, వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగాకలిసి నూతన సిఐ రాజును సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

**మిడ్జిల్, జులై 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటిశాఖ మధ్యలో కెటిఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్, ఎంపిటిసి గౌస్ మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు రాహుల్‌గాంధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడం ఖాయమని తెలిపారు. కెటిఆర్ మంత్రి హోదాలో ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులపై దిగజారుడు మాటలు మాటాడడం సరైంది కాదని తెలిపారు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకోవాలని జాతీయ నాయకులు అయినటువంటి రాహుల్‌గాంధికి క్షమాపణ చెప్పాలని కోరారు. లేదంటే మా ఉద్యమాన్ని ఉధృతం చేసి ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు పర్వతాలు, సత్తయ్య, కుమార్, మల్లికార్జున్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యంగౌడ్, చెన్నయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోరేది కాంగ్రెస్ పార్టీ

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు

**లింగాల, జులై 18 ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్సు కోరేది కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్‌గాంధిపై కెటిఆర్ తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలోని ఏకలవ్య చౌరస్తాలో రాహుల్‌గాంధిపై కెటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ లింగాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కెటిఆర్ తన నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా ఈనాడు ఎక్కడ సరఫరా చేయడం లేదని, దీనిపై స్పష్టత ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని పేర్కొన్నారు. చిల్లరగా మాట్లాడితే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటారని పేర్కొన్నారు. దేశంకోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం రాహుల్‌గాంధి కుటుంబం అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, టౌన్ అధ్యక్షులు పూజారివెంకటయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎస్టీ సెల్‌వెంకటేష్, మాజీ సర్పంచ్‌మల్లయ్య, సీనియర్ నాయకులు కిషన్ నాయక్, రాజల్, ముక్తార్, అశోక్, వెంకటయ్యగౌడ్, నిరంజన, పాండు, బుడ్డయ్య యాదవ్, యువజననాయకులుగోపాల్, నరేష్, రాంబాబు, రామదాసు, రమేష్, రవి, మహేష్, ఆనంద్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

**వనపర్తి టౌన్, జులై18, ప్రభాతవార్త:** వనపర్తిజిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేయుటకై అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లం2, తెలుగు 3, వాణిజ్యం 1, చరిత్ర 2, ఆర్థిక శాస్త్రం1, రాజనీతి శాస్త్రం2, కంప్యూటర్స్ 3, జంతు శాస్త్రం 1 ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్లం4, తెలుగు 3, ఆర్థిక శాస్త్రం1, రాజనీతి శాస్త్రం1, వృక్షశాస్త్రం1, జంతుశాస్త్రం1, కంప్యూటర్స్3 ఖాళీలుఉన్నాయి. ఆత్మకూరు ప్రభుత్వడిగ్రీ కళాశాలలో తెలుగు 1, వాణిజ్యం1, గణితం1, జంతుశాస్త్రం1, కంప్యూటర్స్1 ఖాళీలుఉన్నాయి. పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లం1 , చరిత్ర 1 ఖాళీలు ఉన్నాయి. ఆసక్తి గలఅభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 21వ తేదీలోపు ఆయా కళాశాలల్లో అందజేయాలని, డెమో, ఇంటర్వ్యూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్)లోఉదయం11 గంటలకు అభ్యర్థులుతమ ధృవపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకై కార్డెన్ సెర్చ్

- డీఎస్పీ ఆనంద్‌రెడ్డి

**వనపర్తి, జూలై18, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణకై కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని వనపర్తి డీఎస్పీ ఆనంద్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లవారు జామున 4 గంటల నుండి కొత్తకోటలోని కోట్ల ఆంజనేయస్వామి వీధి, ఎస్సీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా సోదాలు నిర్వహిస్తుండడంతో కాలనీలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఇళ్ల దగ్గర గల బైక్‌లకు సంబంధించిన పత్రాలు, ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీఎస్పీ ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు, రాజకీయ నాయకులు శాంతిభద్రత విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చదువుకున మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. పట్టణంలో కొత్తగా అద్దెకు వచ్చే వారి వివరాలను ఇంటి యజమానులు పూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనుమానితులకు ఇల్లు అద్దెకు ఇవ్వరాదని, ఇంట్లో విలువైన ఆభరణాలు, పెద్ద మొత్తంలో నగదును ఉంచుకోకూడదన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100కు లేదా, స్థానిక పోలీసులకు సమాచారంఇవ్వాలన్నారు. పోలీసులకు సహకరించి కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని, పట్టణంలోని అన్ని కాలనీల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో 70 మంది పోలీసులు పాల్గొనగా పత్రాలు లేని ఒక ఆటోను , 65 బైక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కొత్తకోట ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు మంజునాథ్‌రెడ్డి, హరిప్రసాద్, మురళీ, శ్రీహరి, జగదీష్, హరీష్, ఏఎస్ఐలు సాగర్, రోశయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పార్టీలకతీతంగా విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తాం







విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై18 ప్రభాతవార్త:** విశ్వబ్రాహ్మణులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ఆత్మ విశ్వాసాన్ని కూలిపోకుండా ఉన్నప్పుడే జీవన స్థితిగతులు మారి ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని రాష్ట్ర మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. విశ్వబ్రాహ్మణులు అంటే ఆశించే వాళ్లు కావద్దని, ఒకరు మన సహాయం కోరి వస్తే ఎదుటి వారికి సహాయం చేసే స్థితికి విశ్వబ్రాహ్మణులు ఎదగాలన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్, ఆచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అంటేనే క్రియేటర్స్ అని, తాను కూడా విశ్వబ్రాహ్మణుడిని అని, నేడు ఈస్థాయికి చేరుకోవడానికి చాలా కష్టపడ్డానని అన్నారు. ముఖ్యంగా కార్పొరేట్ మిషన్‌ల కారణంగా విశ్వబ్రాహ్మణులకు చేతి వృత్తులు తగ్గి జీవనాధారం కూలిపోతున్న విషయం విధితమే అన్నారు. ఖచ్చితంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి విశ్వబ్రాహ్మణుల ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, కార్పొరేట్ మిషన్లను సబ్సిడీపైన అందించే విధంగా కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు సీఎంకేసీఆర్ అవకాశం కల్పించితెలంగాణఅసెంబ్లీ మొదటి శాసన సభపతిగా మధుసూదనాచారికి అవకాశమిచ్చారని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వలబాలరాజు పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని మద్దిమడుగుఆలయ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ విష్ణు మూర్తికి రెండుసార్లు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారని, రానున్న రోజు ల్లో వారికి మరిన్నికీలక పదవులు సీఎం కేసీఆర్ కల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. విశ్వబ్రాహ్మణులఅభ్యున్నతికి సీఎంకేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు.

**విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. విశ్వబ్రాహ్మణులు అంటేనే మహా మేధావులని, ఈ జిల్లా గడ్డపై పుట్టిన మహా మేధావి కవి కపిలవాయి లింగమూర్తి అని కొనియాడారు. తన సొంత నిధులతో దసరా పండుగ లోపే కపిలవాయి లింగమూర్తి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి వందల పుస్తకాలను రచించారని, త్వరలోనే ఆయన పేరిటఒక గ్రంథాలయాన్నిఏర్పాటు చేసి వాటిలో ఆయన రచించిన పుస్తకాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఒక పెండ్లి జరగాలన్న పెళ్లికి తాళిబొట్టు విశ్వబ్రాహ్మణులచేత చేయిస్తే ఆ జంట సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. ప్రభుత్వపరంగా విశ్వబ్రాహ్మణ సంక్షేమానికిముఖ్య మంత్రి కేసీఆర్‌దృష్టికి తీసుకెళ్లిన్యాయంజరిగే విధంగాకృషి చేస్తానన్నారు. బీజేపీ నాయకులు దీలిపాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మ ణులను గొంగళి పురుగుగా అభివర్ణిస్తున్న నేటి సమాజానికి అదే గొంగళి పురుగు రూపాంతరం చెంది అందమైన సీతాకోకచిలుకగా మారినప్పుడు విమర్శించిన ఈ సమాజమే ప్రశంశిస్తుందన్నారు. విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. విశ్వబ్రాహ్మణనాయకులుపాండుచారి, ఎం. యాదగిరి, కె. జగన్మోహనాచారి, కె. జంగాచారి, జి. ఆంజనేయులు, జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘాలు, స్వర్ణకారసంఘాలు, కార్పొరేట్ సంఘాలు, అర్చక సం ఘాలసభ్యులు, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కమిటీ సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనతోనే రైతులకు మేలు

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం



రైతు వేదికలో మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల, జులై 18 ప్రభాతవార్త:** రైతులకు మూడు పంటలు పండించేందుకు కరెంటు 24 గంటలు ఇచ్చే ప్రభుత్వం కావాలా మూడు గంటలు రైతులకు కరెంటు చాలు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కావాలా రైతులు గ్రహించి వచ్చే ఎన్నికల్లో రైతులను ఆదుకునే పార్టీకి ఓటేసి గెలిపించుకునేందుకు నిర్ణయించుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. వ్యవసాయ రైతులకు మూడు గంటల కరెంటు చాలన్న పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు మంగళవారం మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో రైతు వేదికలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ప్రజా ప్రతినిధులతో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ తెలంగాణ రాకముందు గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయం దండగ అన్న ప్రభుత్వాలు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 9 ఏళ్లుగా రైతులకు 24 గంటల పాటు ఉచితంగా అందిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కరెంటు సౌకర్యం లేక పంటలు ఎండిపోయేవని ఎండిపోయిన పంటలతో అసెంబ్లీకి ఎమ్మెల్యేలు వచ్చి ధర్నాలు నిర్వహించే వారిని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే అప్పట్లో కెసిఆర్ వ్యతిరేకించారని కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి రైతు వ్యతిరేక పార్టీగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డికి ఆ పార్టీలో ఉండే నాయకులకు వ్యవసాయం గురించి అవగాహన లేదని మండిపడ్డారు. రైతులకు మూడు గంటలు కరెంటు చాలన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేళ్లుగా రైతులకు వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా కరెంటు సౌకర్యం అందిస్తున్నారని అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతుభీమా అంటే పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని విద్యుత్ కొనుగోళ్లలో కుంభకోణం జరిగిందంటూ అసత్య ప్రచారం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని అప్పట్లో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ కాల్పులు జరిగిన సందర్భంలో డిశ్చార్జిలు పెంచడాన్ని కెసిఆర్ వ్యతిరేకించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇక సమావేశంలో ఎంపిటిసి తిరుపతిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి, మండల పార్టీఅధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుంకన్న, రాముడు, మధునాయుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్‌తో ఎన్నో ప్రయోజనాలు: డీఏవో



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 18, ప్రభాతవార్త :** డ్రమ్ సీడర్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఏరువాక శాస్త్రవేత్తలతో డ్రమ్ సీడర్‌తో నేరుగా వరి విత్తే పద్ధతిపై ఏఈవోలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. భరత్ భూషణ్ మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌తో నేరుగా వరి విత్తనం వేయడం వల్ల నాటు వేసే ఖర్చులు ఉండవన్నారు. దీంతో పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. సాధరణంగా నాటే పంట కంటే ఈ పద్ధతిలో 15 నుంచి 20రోజుల పంట ముందు వస్తుందన్నారు. వరి పంటలో కలుపు ఎక్కువగా ఉన్నప్పుడు మందు కొట్టి కలుపును అదుపు చేయవచ్చన్నారు. అంతరం కలుపు, పురుగుల మందువాడకంపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కూరగాయలు, పండ్ల మీద పురుగుల మందు పిచికారీ చేసినప్పుడు కనీసం 10రోజులు తర్వాత మార్కెట్‌కు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త అర్చ న, జడ్చర్ల డివిజన్‌వ్యవసాయ సహాయసంచాలకులు ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారులు గోపీనాథ్, ప్రశాంత్‌రెడ్డి, కిషోర్, సిద్ధార్థ, నరేందర్ పాల్గొన్నారు.

## కేబుల్ చానల్స్ రిపోర్టర్లకు నూతన కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆవుల భాస్కర్ బాబు సాగర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కోఆపరేటివ్ సొసైటీ సమావేశ మందిరంలో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా వివిధ కేబుల్ చానల్స్ రిపోర్టర్లు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో జిల్లాలో కేబుల్ చానల్లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులందరు ఐకమత్యంగా ఉండాలనే నిర్ణయంతో అందరి సమక్షంలో జిల్లా నూతన కేబుల్ చానల్స్ రిపోర్టర్ల అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుమ్మర్ల భాస్కర్, గౌరవ సలహాదారులుగా సురేష్, జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఆవుల భాస్కర్ బాబుసాగర్, ప్రధానకార్యదర్శి 19టీవీ సిలికేశ్వరం శేఖర్, కోశాధికారిగా అనిల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా ప్రకాష్, నరేందర్, కురుమూర్తి, మల్లేష్‌లు ఎన్నికయ్యారు. అదే విధంగా సహాయ కార్యదర్శిగా నాగరాజు, కార్యనిర్వహణ కార్యదర్శిగా బాలు, ప్రచార కార్యదర్శిగా మ్యాదరి సైదులు, సంయుక్త కార్యదర్శిగా పరమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆవుల భాస్కర్ బాబు సాగర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా సమర్థవంతంగా కొనసాగిస్తానని, కమిటీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని, అదే విధంగా ఎన్నిక కాబడినప్రతి సభ్యుడు కృషిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గుంటి శేఖర్ సాగర్, వెంకటయ్య, మణి, కిశోర్, ఆనంద్, రాజేష్‌లతో పాటు వివిధ ప్రాంతాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో అధికమాసం పూజలు ప్రారంభం

**దేవరకద్ర, జులై 18 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం సాయంత్రం అధికమాసం పూజలు ప్రారంభమయ్యాయి. దేవరకద్రలోని ఆర్యవైశ్య మహిళలు అధికమాసం పూజలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజలను ప్రారంభించారు. ఈసందర్భంగా దాదాపు 33 రోజులపాటు ఈపూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఒకరి ఇంట్లో ఈ పూజలు చేసి ఒకపాట చొప్పున ఆలపిస్తారు. పూజలో భాగంగా మొదటి రోజు దోమ లక్ష్మి రామాంజనేయులు దంపతుల ఇంట్లో ఈ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్లలో నాణ్యత పాటించాలి

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

**ఇటిక్యాల, జులై18 ప్రభాతవార్త:** గ్రామాలలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద చేపడుతున్న సిసి రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్లు వేయాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని మొగలిరావుల్ చెరువు గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డుకు ఎమ్మెల్యే హాజరై భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు ఏర్పాటు కోసం సిసి రోడ్లు వేయడం జరుగుతుందని రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సకాలంలోరోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఎమ్మెల్యే అబ్రహాంను, సర్పంచ్‌లను గ్రామ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజు, జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాముడు, మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు చంద్రన్న, రామచంద్రుడు, సయ్యద్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రవినాయక్‌పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

● బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్

**మిడ్జిల్, జులై 18 ప్రభాతవార్త:** ప్రజాహిత పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్‌రెడ్డి బాలానగర్ మండల కేంద్రంలో కబ్జాలపై స్పందిస్తూ జిల్లా కలెక్టర్ రవినాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు సరైనవి కాదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని వ్యక్తిగత విమర్శలకు పోయి జిల్లా అత్యున్నత హోదాలో ఉన్న కలెక్టర్‌ను ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌ను ఏం పీకుతున్నారని తిట్టడం కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిరుధ్‌రెడ్డికి తగదని వెంటనే ఆ మాటలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని తెలిపారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## గురుకుల విద్యాలయాల్లో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌కు విన్నవించిన బీఎస్పీ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్, జులై18, ప్రభాతవార్త:** గురుకుల విద్యాలయాల్లో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ కు బహుజన సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ... కలుషితమైన, నాణ్యతలేని, గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలు వాడడం వల్ల అనారోగ్య పరిస్థితులకు దారితీస్తున్నదని, టాయిలెట్స్, బాత్ రూమ్స్ తగినన్ని లేకపోవడం వల్ల ప్రతి రోజు అవస్థల పాలవుతున్నారని, దోబి వసతి లేకపోవడం వల్ల బట్టలు ఉతుక్కోవడం కష్టంగా ఉందని, టీచింగ్ స్టాఫ్ లేనందున ఆయా సబ్జెక్టుల బోధనాభ్యాసానికి ఆటంకం ఏర్పడుతుందని, స్వంత భవనాలు లేనందున అరకొర వసతులతో మౌలిక సదుపాయాల కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఊరికి దూరంగా గడ్డి ప్రాంతాలలో గల పాఠశాలల్లోకి పాములు, విష పురుగులు కరిచి ప్రాణపాయ స్థితికి గురవుతున్నారని, పగలు రాత్రి నిరంతరం ఒక ఎఎన్ఎం ను నియమించాలని వారు కోరారు. అనంతరం బీఎస్పీ నాయకులు , అసెంబ్లీ కమిటీల ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు గణపురం కృష్ణ, అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జీ నాగనమోని చెన్న రాములు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె మహేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్, జిల్లా కార్యదర్శి బహుజన రమేష్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్యం, ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ ఎల్లస్వామి, బివిఎఫ్ జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర పాల్గొన్నారు.

## ఆపదలో ఆర్థిక సహాయం అందించిన ఎంపీపీ తూడి మేఘారెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న మేఘారెడ్డి బృందం

**వనపర్తి టౌన్, జూలై18, ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన మహేందర్ నాయుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి కింద పడడంతో ఈ విషయాన్ని వనపర్తి నియోజకవర్గ నాయకులు పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి మానవ దృక్పథంతో రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం గ్రామానికి చెందిన వీరస్వామి ద్వారా పంపించడంతో వారు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో పెబ్బేరు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గద్వాల చేనేత చీరలు ప్రపంచ ఖ్యాతిని గడించడం గర్వకారణం

- గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల ప్రతినిధి, జులై18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మి కుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, గద్వాల చేనేత చీరలకు దేశంలోనే ప్రపంచ ఖ్యాతిని గడించడం గర్వకారణమని, చేనేతకు అధిక ప్రాధాన్యతనిచ్చి చేనేత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికులకు అవగాహన సదస్సు కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మన్న, అక్కల శాంతారం, బసప్ప, శ్రీనివాసులు, విజయలక్ష్మి వీరందరూ వారికున్న సమస్యలను వివరించారు. క్లస్టర్ స్కీం మంజూరు చేయాలని, పెన్షన్ కార్డులు ఇప్పించాలని, బ్యాంకుల ద్వారా లోన్, సబ్సిడీ పీఎంజీవీబీపై పథకం బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లాలని, ఇండ్లు లేని వారికి ఇంటి పట్టాలు ఇప్పించాలని చేనేత కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని, ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్రతి స్కీంలుఅందరికీ చేరేలా పరిష్క రించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చేనేతకు చేయూత, చేనేత మిత్ర, పావలా వడ్డీ, చేనేత రుణమాఫీ నేతన్నకు భీమా పథకం అనేక పథకాలు ప్రవేశ పెట్టడంజరిగిందన్నారు. చేనేత కార్మికుల ఇల్లు వారితండ్రి తాతలపేర్లపై ఉన్నందున అట్టి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ కోరారు. గద్వాల చేనేత పరిశ్రమకు ప్రఖ్యాతి ఉందని దాని ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 1142 మగ్గాలకు జియో ట్యాగిం గ్ చేయడమైందని, మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... గతంలో యావత్ ప్రపంచానికి నల్ల సోమనాద్రి చేనేత రంగాన్ని పరిచయం చేసిఅనేక కుటుంబాలకు ఆసరాగా నిలిచారని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేసిన చీరలను అమ్ము కునేలా తగిన మార్కెట్ ఏర్పాటు చేసేందుకుచర్యలు తీసుకోవాలనిఅన్నారు. ఈ వృత్తిలో ఉన్న వారికి భవిష్యత్తు అనేది తగ్గుకుంటూ వస్తున్నది, చేనేత నైపుణ్యాన్ని అందరికీ అలవర్చుకునేలా ప్రభుత్వం తగు చర్యలు తీసు కుంటుందని అన్నారు. రైతులతో పాటు వ్యక్తి గత భద్రత కల్పించడం జరిగిం దని, ప్రభుత్వం నుండిఅన్ని పథకాలుకావా లంటే జియోట్యాగింగ్ పెంచుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఏడి గోవిందయ్య, ఎంపీపీ విజయ కుమార్, కౌన్సిలర్ శ్రీనివాసులు, రామ లింగేశ్వర కంబ్లె, శ్రీనివాసులు, నారాయణ, శ్రీమన్నారాయణ, చేనేత కార్మిక సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**అన్ని రకాల వైద్య సేవలు అందించి వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి, జులై18, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించి వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ఏరియా ఆసుపత్రిలో ఐసీయూ, వయో వృద్ధుల ఫిజియోథెరఫీ, జిల్లా మెంటల్ హెల్త్ క్లినిక్ , ప్రాణవాయుగది, మార్చురీ గదులను గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి విభాగాల సేవలపై రోగులనువివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఐసీయూ యూనిట్ వల్ల మెరుగైన వైద్య సేవలు అందుతాయని, అలాగే వయో వృద్ధుల ఫిజియోథెరఫీ జిల్లా మెంటల్ క్లినిక్ , ఆక్సిజన్ అందించేందుకు 60 సిలిండర్లు ఏర్పాటు చేశామని, వీటిపై స్టాఫ్ నర్సులకు అవగాహన కల్పించాలని, ప్రాణ వాయుగది ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి అన్ని రకాల సేవలు అందించేలా కృషి చేస్తున్నదనితెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు, వయోవృద్ధులకు ఫిజియోథెరఫి, ఆక్సిజన్ అందించేందకు వీటిపై స్టాఫ్ నర్సులకు శిక్షణ ఇచ్చేందుకు సరోజిని హాస్పిటల్ వారితో మాట్లాడి ఫాలప్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్యాధికారిడాక్టర్ శశికళ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రుశాలిని, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.